# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ ఆదివారం 25-9-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 47 పేజీలు:6 వెల: రూ.1/-


## టీఎస్ పీఈసెట్ - 2022 ఫలితాలు విడుదల

హైదరాబాద్, సెప్టెంబర్ 24: టీఎస్ పీఈసెట్ –2022 ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలను రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆర్ లింబాద్రి, మహాత్మాగాంధీ యూనివర్సిటీ వీసీ సీహెచ్ గోపాల్ రెడ్డి కలిసి విడుదల చేశారు. టీఎస్ పీఈసెట్‌లో 95.93 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రకటించారు. బ్యాచులర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్(బీపీఈడీ) కోర్సుల్లో పురుష అభ్యర్థులు 98.33 శాతం, అమ్మాయిలు 91.40 శాతం ఉత్తీర్ణత సాధించారు. అండర్ గ్రాడ్యుయేషన్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్(యూజీడీపీఈడీ) కోర్సుల్లో అబ్బాయిలు 97.04 శాతం, అమ్మాయిలు 95.14 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు.

అండర్ గ్రాడ్యుయేషన్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్(యూజీడీ పీఈడీ), బ్యాచులర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్(బీపీఈడీ) కోర్సుల్లో ప్రవేశానికి నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఈ నెల 21న రాష్ట్ర వ్యాప్తంగా ఫిజికల్ ఈవెంట్స్ పరీక్షలు జరిగిన విషయం విదితమే. రాష్ట్ర వ్యాప్తంగా 6 కేంద్రాల్లో జరిగిన పరీక్షలకు 3,659 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా, 2,360 మంది హాజరైనట్లు అధికారులు వెల్లడించారు. మొత్తంగా 2,264 మంది ఉత్తీర్ణత సాధించారు.

## తెలంగాణ ఇంటర్ బోర్డు కార్యదర్శిగా నవీన్ మిట్టల్



హైదరాబాద్, సెప్టెంబర్ 24: తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శిగా నవీన్ మిట్టల్‌కు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు నవీన్ మిట్టల్.. ఇంటర్ బోర్డు కార్యదర్శిగా కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రస్తుతం ఇంటర్ బోర్డు కార్యదర్శిగా కొనసాగుతోన్న ఒమర్ జలీల్ ఈ నెల 30వ తేదీన పదవీ విరమణ చేయనున్నారు. నవీన్ మిట్టల్ ప్రస్తుతం కళాశాల విద్య, సాంకేతిక విద్యాశాఖలకు కమిషనర్‌గా కొనసాగుతున్నారు.

## మధ్యధరా సముద్రంలో మునిగిన పడవ.. 77 మంది వలసదారులు మృతి

టార్టస్, సెప్టెంబర్ 24: సిరియా తీరంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకున్నది. బతుకుతెరువు కోసం పొట్టచేతపట్టుకుని వెళ్తున్న వలసదారుల పడవ మధ్యధరా సముద్రంలో మునిగిపోయింది. దీంతో 77 మంది మృతిచెందారు. తీవ్ర ఆర్థిక మాద్యంలో కూరుకుపోయిన లెబనాన్‌లో ఉపాధి కరువవడంతో అక్కడి ప్రజలు సిరియాకు సముద్రమార్గంలో అక్రమంగా వలస వెళ్తున్నారు. ఈ క్రమంలో సిరియా సముద్ర తీరంలో వారి పడవ మునిగిపోయిందని, 77 మంది చనిపోయారని సిరియా ఆరోగ్య శాఖ మంత్రి హసన్ అల్ ఘబాశ్ తెలిపారు.

మరో 20 మందిని కాపాడామని ప్రస్తుతం వారు చికిత్స పొందుతున్నారని చెప్పారు. మిగిలినవారికోసం గాలిస్తున్నామని వెల్లడించారు. ప్రమాదం సయంలో పడవలో సుమారు 150 మంది ఉన్నారు తెలిపారు. సామర్థ్యానికి మించి ప్రయాణికులు ఉండటంతోనే పడవ మునిగిపోయిందన్నారు.

2019 నుంచి లెబనాన్‌లో కరువు విలయతాండం చేస్తున్నది. తినడానికి తిండి కూడా కరువవడంతో ప్రజలు సిరియా, పాలస్తీనాకు అక్రమంగా వలస వెళ్తున్నారు. ఈ క్రమంలో ప్రమాదాల బారినపడి మార్గ మధ్యలోనే మృత్యువడికి చేరుతున్నారు.

## మంచుతో బతుకమ్మ తయారీ.. పీజీ స్టూడెంట్స్- వినూత్న ఆలోచన!



హైదరాబాద్, సెప్టెంబర్ 24: తెలంగాణలో తొమ్మిది రోజుల పాటు జరిగే పూలపండుగ సంబురాలు రేపటి నుంచి(ఆదివారం) ప్రారంభం కానున్నాయి. బతుకమ్మ పండుగను పురస్కరించుకుని హైదరాబాద్? బేగంపేట్‌లోని వంటకళలో(ఇ-బీశ్రీతినిజీటీఎ జీటీబిబ) పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా విద్యార్థులు ఓ వినూత్నమైన ఆలోచన చేశారు. అత్యాధునిక ఎలక్ట్రికల్ కార్వింగ్ టూల్స్ తో పది అడుగుల మంచు బతుకమ్మను తయారు చేసి అందరితో వావ్? అనిపించుకుంటున్నారు.

బతుకమ్మ అంటే "చల్లగా కలకాలం ఉడాలి" అని అర్థం. వర్షాకాలం చివరిలో ప్రకృతి మానవాళికి అందించే సమృద్ధిని తెలియజేయడానికి ఈ పండుగను జరుపుకుంటారు. 'బతుకమ్మ' థీమ్‌తో టాస్క్ లో భాగంగా వంటకళలో పీజీ డిప్లొమా విద్యార్థులు ఎనిమిది మంచు బ్లాక్‌లపై ఉలి, రంపపు వంటి పరికరాలతో ఫ్యూజింగ్ టెక్నిక్‌ని ఉపయోగించి ఈ బతుకమ్మని రూపొందించారు.

400 కిలోల అతిపెద్ద బరువుతో మంచుతో ఈ బతుకమ్మను తీర్చిదిద్దే పనిలో విద్యార్థులు విజయం సాధించారు. అంతేకాకుండా దీన్ని ప్రమిదళతో వెలిగించారు. చివరి మెరుగుల కోసం బంతిపూలతో పాటు ఇతర సాంప్రదాయ పూలను ఉపయోగించారు.

### చరిత్రలో నేటినిజం



(సెప్టెంబర్ 25 హృద్రోగ నిపుణుడు భూపతిరాజు సోమరాజు జననం..)



–రాధశ్రీ

సెల్:9494481210

## మురుగు నీటి శుద్ధి నగరంగా హైదరాబాద్ : మంత్రి కేటీఆర్



హైదరాబాద్, సెప్టెంబర్ 24: హైదరాబాద్‌లోని ఫతేనగర్‌లో నిర్మాణంలో ఉన్న ఎస్టీపీ(మురుగు నీటి శుద్ధి కేంద్రం)ని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్టీపీల్లో వినియోగించే సాంకేతికతపై కేటీఆర్ ఆరా తీశారు. ఎస్టీపీ పనులు చేస్తున్న కార్మికులతో కేటీఆర్ మాట్లాడారు.

హైదరాబాద్‌లో నిర్మాణంలో ఉన్న మురుగునీటి శుద్ధి కేంద్రాల పనులను పర్యవేక్షించినట్లు కేటీఆర్ ట్వీట్ చేశారు. 1259 ఎంఎల్‌డీ కెపాసిటీతో నిర్మిస్తున్న ఈ ఎస్టీపీలు 2023 ఎండకాలం నాటికి అందుబాటులోకి వస్తాయన్నారు. 100 శాతం మురుగునీటి శుద్ధి నగరంగా హైదరాబాద్ మారబోతుందని కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న బతుకమ్మ చీరల పంపిణీ

హైదరాబాద్, సెప్టెంబర్ 24: ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ చేనేత సహకార సంస్థ ( టెస్కో) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కోటి బతుకమ్మ చీరల పంపిణీ ముమ్మరంగా కొనసాగుతుంది. 240 పైచిలుకు వెరైటీ డిజైన్‌లతో చీరలు తయారు చేశారు. ఒక కోటి 18 లక్షల చీరలు మహిళలకు పంపిణీ చేస్తున్నారు. ఆయా జిల్లాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర స్థానిక ప్రజా ప్రతినిధులు ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఇటీవల మంత్రి కేటీఆర్ సిరిసిల్ల పట్టణంలో జరిగిన కార్యక్రమంలో బతుకమ్మ చీరల పంపిణీ ప్రారంభించారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు, ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని మంత్రి పేర్కొన్నారు.

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు నిదర్శనంగా భావించే బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడ బిడ్డల కోసం సీఎం కేసీఆర్ ప్రతి ఏడాది కోట్ల వ్యయంతో ఈ ఉత్సవాలు ఘనంగా జరిపిస్తున్నారు. ఈ ఏడాది రూ. 340 కోట్ల వ్యయంతో ఒక కోటి 18 లక్షల చీరలను ప్రభుత్వం పంపిణీ చేస్తుంది. బతుకమ్మ చీరల తయారీలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా వేల మంది చేనేత కార్మికులు ఉపాధి పొందారు. రంగు రంగుల వన్నెల్లో, కలర్ ఫుల్ రంగులతో సిరిసిల్ల, పోచంపల్లి, గద్వాల్ తదితర ప్రాంతాల్లో నేతన్నలతో నేయించి రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో మహిళా లబ్దిదారులకు భారీగా పంపిణీ చేస్తున్నారు. ఈ సంవత్సరం బతుకమ్మ చీరలు మరింత ఆకర్షణీయంగా వెండి, బంగారు, జరీ అంచులతో తయారు చేయించారు. ముఖ్యమంత్రి ఆకాంక్ష మేరకు ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం ప్రతి బతుకమ్మ పండుగకు తెలంగాణ ఆడబిడ్డలకు రంగు రంగుల డిజైన్లలో చీరలు ఉచితంగా అందిస్తోంది.

గత ఆరు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు చీరలను ఉచితంగా పంపిణీచేస్తుంది. నేత కార్మికులకు ఉపాధి కల్పించడం, మహిళలకు పండుగ కానుక అందించడమే లక్ష్యంగా ప్రతి ఏడాది చీరలను ప్రభుత్వం అందజేస్తోంది. కాగా, తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతీ ఆడబిడ్డకు కొత్త చీరను కానుకగా అందజేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. దీన్ని ఒక శుభకార్యంగా భావించి ఏటా ప్రభుత్వం 18 ఏళ్లు దాటిన ఆడపడుచులకు చీరలను కానుకగా అందజేస్తోంది.

రాష్ట్ర ప్రభుత్వం సిరిసిల్ల, పోచంపల్లి, గద్వాల, పెద్దపల్లి, కరీంనగర్, జగిత్యాల చేనేత కార్మికులతో మరమగ్గాలపై ప్రత్యేకంగా తయారు చేయించింది. ఈ చీరల్లో వైవిధ్యం ఉట్టిపడేలా ఈ సారి కొత్త రంగుల్లో నేయించారు. అంతే గాకుండా ప్రతి చీరల్లోనూ బ్లౌజు కూడా ఉంటుంది. అందరికీ ఒకే రకమైన చీరలు కాకుండా జీహెచ్ఎంసీ, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వార్డుల వారిగా, విభిన్నంగా రంగులు, డిజైన్ల చీరలను పంపిణీ చేస్తున్నారు. ఈ బతుకమ్మ చీరలు తెల్లరేషన్ కార్డుదారులకే అందజేస్తున్నారు. ఇందులో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిల్లోనే సుమారు 10.46 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. బతుకమ్మ ఉత్సవాలను తెలంగాణ మహిళలు ఘనంగా జరుపుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. బతుకమ్మ పండుగకు తీరొక్క పువ్వుతో గౌరమ్మను అలంకరించినట్లే బతుకమ్మ ఆడటానికి వెళ్లే మహిళలు తీరొక్క రంగు చీరల్లోఅందంగా ముస్తాబవ్వడానికి ప్రభుత్వం వాటిని తయారు చేయించింది. తెలంగాణ ఆడ బిడ్డలు గొప్పగా జరుపుకునే ఈ బతుకమ్మ పండుగను మహిళలు ఆత్మగౌరవంతో జరుపుకునేలా కొన్ని సంవత్సరాలుగా వారికి ఉచితంగా చీరలను ప్రభుత్వం పంపిణీ చేస్తోంది.

గత సంవత్సరం 26 డిజైన్లతో బతుకమ్మ చీరలను టెస్కో అధికారలను తయారు చేయించగా ఈ సంవత్సరం 240 పై చిలుకు వెరైటీ డిజైన్లను బతుకమ్మ చీరల తయారీలో వినియోగించారు. ఈ సంవత్సరం వెండి, బంగారు, జరీలతో పాటు డాబి, జాకాడ్ అంచుల డిజైన్లతో చీరల పంపిణీకు జౌళిశాఖ సిద్ధం చేసింది. ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మహిళల కోసం 9 గజాల చీరలను ప్రత్యేకంగా 8 లక్షల చీరలను ప్రభుత్వం రూపొందించింది. రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ చీరల పంపిణీ ముమ్మరంగా కొనసాగుతుంది.

## మాది ఎంప్లాయీస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం : గంగుల




హైదరాబాద్, సెప్టెంబర్ 24: తెలంగాణ ప్రభుత్వం ఎంప్లాయీస్ ఫ్రెండ్లీ ప్రభుత్వమని, సీఎం కేసీఆర్ ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉంటారని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో బీసీ సంక్షేమశాఖ గురుకులాల ప్రిన్సిపాల్స్, రీజనల్ కోఆర్డినేటర్లు, బీసీ హాస్టల్స్ వార్డెన్లు, జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారులతో సమావేశవయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీలు గతంలో విద్యాలయాలు, ఆర్థిక పరిస్థితి సరిగా లేక కులవృత్తులను చేసుకుంటూ విద్యకు దూరమయ్యారని, నేడు చదువుతో పాటు కులవృత్తుల్లో రాణించే సీఎం కేసీఆర్ చర్యలు చేపడుతున్నారన్నారు. విద్యాపరంగా, పాలనాపరంగా, సంక్షేమపరంగా రాష్ట్రంలో మెజారిటీ ఉన్న బీసీలకు సీఎం కేసీఆర్ పెద్ద వాటా ఇచ్చారన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు 19 గురుకులాల ఉండగా.. 310కి పెంచి.. 1,65,400 మంది బీసీ బిడ్డలకు నాణ్యమైన విద్య అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు.

700 హాస్టళ్లలో 413 ప్రీమెట్రిక్ హాస్టల్స్, 287 పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లలో 57,783 మందికి ఆశ్రయం కల్పించి విద్యనందిస్తున్నట్లు చెప్పారు. అక్టోబర్‌లో మరో 33 గురుకులాలు, 15 డిగ్రీ కాలేజీలను మార్కెట్ డిమాండ్ ఉన్న కోర్సులతో ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. ఇంతమంది పిల్లలు బీసీ గురుకులాల్లో చదివి ఉన్నత ఉద్యోగులుగా, సమాజానికి మార్గదర్శకులుగా నిలుస్తున్నారన్నారు. ఇంగ్లిష్ మీడియంలో చదువుతూ పెద్ద కొలువులు సాధిస్తున్న వారిని చూసి తల్లిదండ్రులు సంతోషపడుతున్నారని, దాన్ని మరింత పెంచే బాధ్యత మనందరం తీసుకోవాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మంత్రి గంగుల కమలాకర్, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రావెంకటేశం, ఇతర ఉన్నతాధికారులు మల్లయ్య బట్టు, బాలాచారి, అలోక్ కుమార్, చంద్రశేఖర్, సంధ్య, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో టీ20 క్రికెట్ మ్యాచ్ హీట్.. ఉవ్విళ్లూరుతున్న అభిమానులు

హైదరాబాద్, సెప్టెంబర్ 24: నగరంలో టీ20 క్రికెట్ మ్యాచ్ సందడి నెలకొంది. భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య జరగాల్సిన మూడో మ్యాచ్ హైదరాబాద్‌లోనే జరుగుతున్న సంగతి తెలిసిందే. ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికగా ఆదివారం నాడు ఈ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ కోసం భారత్, ఆస్ట్రేలియా జట్ల ఆటగాళ్లు హైదరాబాద్ చేరుకున్నారు. నగరంలోని హోటల్ తాజ్ కృష్ణలో ఆస్ట్రేలియ ఆటగాళ్లకు, పార్క్ హయత్‌లో టీమిండియా ఆటగాళ్లకు బస ఏర్పాటు చేస్తున్నారు.

సుమారు మూడేళ్ల తర్వాత ఈ స్టేడియంలో అంతర్జాతీయ మ్యాచ్ జరగడం, దానికితోడు కరోనా కారణంగా గత రెండు సీజన్ల ఐపీఎల్ మ్యాచులు కూడా ఇక్కడ లేకపోవడంతో.. క్రీడాభిమానులు ఈ మ్యాచ్ టికెట్ల కోసం ఎగబడుతున్నారు. దీనికితోడు శుక్రవారం నాడు జరిగిన రెండో టీ20లో భారత్ గెలవడంతో సిరీస్ 1–1తో సమం అయింది. దీంతో హైదరాబాద్‌లో జరిగే మ్యాచ్ గెలిచిన జట్టుకే సిరీస్ కైవశం అవుతుంది. ఈ క్రమంలో ఈ మ్యాచ్ చూసేందుకు అభిమానులు ఉవ్విళ్లూరుతున్నారు.

శంషాబాద్ చేరుకున్న టీమిండియా..

ఉప్పల్ వేదికగా జరిగే మ్యాచ్ ఆడేందుకు టీమిండియా సభ్యులు సాయంత్రం 6.30 సమయంలో శంషాబాద్ చేరుకున్నారు. అక్కడి నుంచి భారీ బందోబస్తు మధ్య వాళ్లందర్నీ హోటల్ తాజ్ కృష్ణకు తరలించారు అధికారులు. శనివారం నాడు హోటల్‌లో విశ్రాంతి తీసుకున్న ఆటగాళ్లు.. ఆదివారం నాడు సిరీస్ డిసైడర్‌లో ఆస్ట్రేలియాతో తలపడనున్నారు.




## మహిళా ఉద్యోగులకి బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన గవర్నర్ తమిళి సై



హైదరాబాద్, సెప్టెంబర్ 24: బతుకమ్మ వేడుకలని పురస్కరించుకుని రాజ్ భవన్ లోని మహిళా ఉద్యోగులు..సిబ్బందికి బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు గవర్నర్ తమిళి సై సౌందరరాజన్. తెలంగాణ సంబురం బతుకమ్మ పండుగ సంస్కృతి సంప్రదాయానికి ప్రతీక మాత్రమే కాదు.. బతుకమ్మలో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయని తమిళిసై సౌందరరాజన్ అన్నారు. బతుకమ్మలో సంస్కృతి, సాంప్రదాయాలతో పాటు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయి. రాష్ట్ర ప్రజలందరూ సంతోషకర వాతావరణంలో, కుటుంబసభ్యులతో కలిసి వేడుకలు జరుపుకోవాలన్నారు. తెలంగాణ ఆడపడుచులకు రాష్ట్ర గవర్నర్ తమిళిసై బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## న్యూ ఇండియాలో ప్రతిభకు లోటు లేదు కానీ ప్రపంచవ్యాప్తంగా నైపుణ్యం కలిగిన భారతీయులకు డిమాండ్ పెరుగుతోంది: రాజీవ్ చంద్రశేఖర్




న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24: ఎలక్ట్రానిక్స్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఇూఅవి) ఈ రోజు కేంద్ర ప్రభుత్వం యొక్క స్కిల్ ఇండియా చొరవ కింద నైపుణ్యం చొరవ కోసం శామ్‌సంగ్ ఇండియాతో ఒక అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలలో పరిశ్రమకు సంబంధించిన నైపుణ్యాలను నేర్పించడం ద్వారా యువతకు ఉపాధిని పెంపొందించడం దీని లక్ష్యం.

'శామ్‌సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్' కార్యక్రమం 18 మరియు 25 సంవత్సరాల మధ్య వయస్సు గల 3,000 మంది నిరుద్యోగ యువతను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ , బిగ్ డేటా , కోడింగ్ మరియు ప్రోగ్రామింగ్ వంటి భవిష్యత్ సాంకేతికతలలో నైపుణ్యంతో అప్‌గ్రేడ్ చేయడం లక్ష్యంగా పెట్టుకుంది .

ఈ కార్యక్రమంలో కేంద్ర నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవస్థాపకత శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ పాల్గొన్నారు. "నైపుణ్యాలు యువతను ఉపాధి పొందేలా చేయడమే కాకుండా వారిని ఉపాధి పొందేలా చేయాలి మరియు ఉపాధికి గేట్‌వేలను తెరిచి యువత శ్రేయస్సుకు గేట్‌వేగా ఉండాలి. ఉపాధి ఆధారిత నైపుణ్యాలు ఎంత ఎక్కువగా ఉంటే అది ఔత్సాహిక భారతీయ యువతకు అంతగా ఉపయోగపడుతుంది' అని చంద్రశేఖర్ ఈ సందర్భంగా అన్నారు. పెరుగుతున్న డిజిటల్ ప్రపంచంలో అవకాశాలను ఉపయోగించుకునేందుకు మరియు భారతదేశాన్ని ప్రతిభా వారధిగా మార్చడానికి ప్రభుత్వం నైపుణ్యాలపై దృష్టి సారిస్తోంది. భారతదేశంలో ప్రతిభకు కొరత లేదని , ప్రతిభావంతులైన మరియు నైపుణ్యం కలిగిన భారతీయులకు నేడు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ పెరిగిందని ఆయన పేర్కొన్నారు.

సుస్థిర పరిష్కారాల కోసం పరిశ్రమ మరియు నైపుణ్య పర్యావరణ వ్యవస్థ మధ్య సన్నిహిత భాగస్వామ్యాలను రూపొందించడానికి ప్రణాళికలను రూపొందించాలని నేషనల్ స్కిల్స్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ మరియు మంత్రిత్వ శాఖను మంత్రి కోరారు. ప్రతి భారతీయుడికి డిజిటల్ అవకాశాలు సమానంగా అందుబాటులో ఉండాలనేది ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దార్శనికత అని పేర్కొన్న చంద్రశేఖర్, కేవలం ప్రముఖ విద్యా సంస్థలతోనే కాకుండా టైర్ 2 మరియు టైర్ 3 నగరాల్లోని విశ్వవిద్యాలయాలు మరియు సంస్థలతో కూడా ప్రయత్నాలు చేపట్టాలని అన్నారు. యువ భారతీయులకు నైపుణ్యాలతో సాధికారత కల్పించడానికి ఎస్ ఎస్ ఎస్ సిఐతో శామ్ సంగ్ చొరవను స్వాగతించిన ఆయన, "భారతదేశానికి మరియు భారతీయులకు మంచి భాగస్వామిగా ఉండటానికి ఇది నిజమైన లక్షణం" అని అన్నారు, మరియు ఈ ప్రదేశాల నుండి లక్షలాది మంది విద్యార్థులకు నైపుణ్య అవకాశాలను నిర్ధారించడానికి టైర్ 2 మరియు టైర్ 3 నగరాలలో వారి కార్యక్రమాలను ప్రధాన కేంద్రంగా ఉంచాలని కోరారు.

శాంసంగ్ సౌత్ వెస్ట్ ఆసియా ప్రెసిడెంట్ మరియు అఇూ కెన్ కాంగ్ మరియు ఇూఅవి అఇూ డా. అభిలాష గౌర్ ఈ ఎంఓయూపై సంతకం చేశారు.

ఈ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి మరియు ఆంత్రప్రెన్యూర్షిప్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ అతుల్ కుమార్ తివారీ, ఎన్ ఎస్ డిసి సిఒఓ శ్రీ వేద్ మణి తివారీ, ఇఎస్ఎస్సిఐ ఛైర్మ న్ శ్రీ అమృత్ మన్వానీ, శామ్ సంగ్ ఇండియా డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పీటర్ రీ మరియు శామ్ సంగ్ ఇండియా సీఎస్ఆర్ హెడ్ శ్రీ పార్థా ఘోష్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉచిత మహిళల క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి గంగుల



కరీంనగర్, సెప్టెంబర్ 24 (నేటినిజం ప్రతినిధి): కరీంనగర్ లో శనివారం మెగా ఉచిత మహిళల క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, డివిజన్ కార్పొరేటర్ మేచినేని వనజ అశోక్ రావు పాల్గొన్నారు. స్థానిక వావిలాలపల్లిలో నిర్వహించిన శిబిరానికి భారీ సంఖ్యలో మహిళలు తరలివచ్చారు.

# శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకున్న టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



నాగర్ కర్నూల్ , సెప్టెంబర్ 24: శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. స్వామి వారిని దర్శించుకున్న అనంతరం అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజుతో కలిసి కవిత మీడియాతో మాట్లాడారు. మల్లికార్జున స్వామి, భ్రమరాంభ అమ్మవారిని ఎన్నిసార్లు చూసినా తనివి తీరదన్నారు. కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. స్వామి వారి దయ వల్ల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు ప్రజలందరూ బాగుండాలని ప్రార్థించాను. శ్రీశైలం ఆలయం ఎంతో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. తిరుమల మాదిరిగానే శ్రీశైలం సన్నిధి కూడా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని కవిత తెలిపారు.

# విశాఖ కంటైనర్ టెర్మినల్ వద్ద మత్స్యకారుల నిరసన



అమరావతి, సెప్టెంబర్ 24: తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విశాఖ కంటైనర్ టెర్మినల్ వద్ద మత్స్య కారులు నిరసన తెలిపారు. 20 సంవత్సరాల క్రితం టెర్మినల్ నిర్మాణానికి భూములిచ్చిన మత్స్యకారులకు ప్రభుత్వం పలు సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చి నెరవేర్చ లేదని మత్స్యకారులు ఆరోపించారు. 60 గజాలు ఇంటి స్థలం, రూ. లక్ష పరిహారం, ఇంటికో ఉద్యోగం ఇంతవరకు నెరవేరలేదని నిరసన తెలిపారు.

షిప్‌లు వచ్చే మార్గంలో 25కి పైగా బోట్లు అడ్డుపెట్టి నిరసనకు యత్నించారు. మత్స్యకారుల ఆందోళనలతో భారీగా పోలీసు బలగాలు మోహరించాయి. అక్కడ ఉద్రిక్తతలు తలెత్తకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకున్నారు.

# వ్యవసాయ శాఖ అధికారులపై మంత్రి హరీశ్ రావు ఆగ్రహం

మెదక్, సెప్టెంబర్ 24: నేటినిజం ప్రతినిధి):వ్యవసాయ శాఖ అధికారుల వద్ద పంటల సాగు వివరాలు లేకపోవడంతో రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖల మంత్రి హరీశ్ రావు వ్యవసాయ శాఖ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు క్లస్టర్ వారిగా అధికారులను నియమించినా ఎందుకు పనిచేయడం లేదన్నారు. పనితీరు మార్చుకోవాలని సూచించారు.

గర్భిణీలకు, బాలింతలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి, అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే మాణిక్యరావు, జిల్లా కలెక్టర్ శరత్, ఉమ్మడి జిల్లా డీసీఎం చైర్మన్ శివకుమార్ తదితరులు ఉన్నారు.



# బతుకమ్మ సంబరాలలో ఆడి పాడిన "స్మార్ట్ కిడ్జ్"చిన్నారులు





ఖమ్మం, సెప్టెంబర్ 24: (నేటినిజం ప్రతినిధి): తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను ఒకచోట చేర్చి ఆనందోత్సాహాల మధ్య ఆడి పాడారు. ఖమ్మం నగరంలోని స్మార్ట్ కిడ్జ్ పాఠశాల చిన్నారులు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల ఉట్టిపడే విధంగా పట్టు వస్త్రాలను ధరించి అందంగా ముస్తాబై బతుకమ్మలను తీసుకువచ్చి పాఠశాల ప్రాంగణంలో బతుకమ్మ పాటలకు చిన్నారులతో కలిసి ఉపాధ్యాయునులు సైతం బతుకమ్మ పాటలకు డాన్సులు చేస్తూ చిన్నారులను ఉత్తేజపరిచారు. సంస్కృతి సంప్రదాయబద్ధంగా పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ, ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ పండుగన రోజు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మలను రంగురంగుల పూలతో అలంకరించి చిన్నారులు పలువురిని ఆశ్చర్యానికి గురి చేశారు. చిట్టి చిట్టి అడుగులతో ముత్యాలు చేస్తూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు తామే నిలువెత్తువద్దమని నిరూపించారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ పూర్వకాలం నుండి బతుకమ్మ పండుగ ఎంతో విశిష్టత కలిగిందని,తీరొక్క పూలతో మహిళలు అందంగా అమర్చి అందరూ ఒక చోట చేరి సంస్కృతి సంప్రదాయాలను గుర్తు చేసే విధంగా కాపాడుకునే విధంగా ప్రాచీనం నుండి ఈ పండుగ జరుపుకోవడం జరుగుతుందని, పిల్లలకు తల్లిదండ్రులు చరిత్రను తెలియజేయాల్సిన అవసరం ఉందని పండుగల మీద అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని, ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ పండుగ మంచి గుర్తింపు తీసుకొచ్చిందని, దీనిలో భాగంగానే చరిత్ర నేర్పేందుకు సంస్కృతిని తెలియజేసేందుకు మా పాఠశాల యందు ప్రతి కార్యక్రమాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు సిబ్బంది మరియు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కోటి మందికి బతుకమ్మ చీరల పంపిణీ : మంత్రి ఎర్రబెల్లి



వరంగల్, సెప్టెంబర్ 24: రాష్ట్రంలో కోటి మందికి బతుకమ్మ చీరలను అందజేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల, కొడకండ్ల, పాలకుర్తి, పెద్ద వంగర, తొర్రూరు, రాయపర్తి మండల కేంద్రాల్లో వేర్వేరుగా ఏర్పాటు చేసిన సభలు, సమావేశాల్లో మహిళలకు బతుకమ్మ చీరలను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పంపిణీ చేశారు. ముందుగా ప్రతి మండల కేంద్రంలో మంత్రికి మహిళలు, డప్పు చప్పుళ్ళ, సంప్రదాయ బతుకమ్మలు, మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ర్యాలీలో మంత్రి బతుకమ్మను తలపై ఎత్తుకొని మహిళలతో కలిసి నడిచారు. అనంతరం ఆయా మండలాల్లోని వివిధ గ్రామాల మహిళలకు బతుకమ్మ చీరలు మంత్రి అందజేశారు.

ఈనందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల పండుగలను ప్రభుత్వమే చేసే కొత్త సంప్రదాయాన్ని తెలంగాణ రాష్ట్రం వచ్చాక మొదలు పెట్టారన్నారు. బతుకమ్మ పండుగను రాష్ట్ర వండుగగా నిర్వహించుకుంటున్నామన్నారు.

ప్రతి ఏడాది బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ ఆడపడుచులందరికీ ఇంట్లో పెద్దకొడుకుగా సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్నారన్నారు. ఈ సంవత్సరం 24 విభిన్న డిజైన్లు 10 రకాల ఆకర్షణీయమైన రంగుల్లో మొత్తం 240 రకాల త్రెడ్ బోర్డర్ ? దారపు పోగుల అంచులతో చీరలు తయారు చేశారన్నారు. ఈ బతుకమ్మ చీరల ప్రాజెక్టు కోసం మొత్తం రూ.339.73 కోట్ల ఖర్చు చేసినట్లు తెలిపారు. ఈసారి కోటి మంది తెలంగాణ ఆడబిడ్డలకు బతుకమ్మ కానుక ఇవ్వడం పట్ల కేసీఆర్, కేటీఆర్ లకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో 3 కోట్ల 70 లక్షల విలువైన 1లక్షా 9 వేల 775 చీరలు పంపిణీ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, సీనియర్ నాయకులు, అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# అంకాలజీ క్యాంపునకు విశేష స్పందన : మంత్రి గంగుల



కరీంనగర్, సెప్టెంబర్ 24 (నేటినిజం ప్రతినిధి): హైదంాబాద్‌లోని అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్ (యాఎ) ఆధ్వర్యంలో శనివారం కరీంనగర్ లో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపుల జరిగింది. అంకాలజీ సంబంధిత వ్యాధులను గుర్తించేందుకు ఏర్పాటు చేసిన 500 మందికి పైగా మహిళలు హాజర య్యారు. అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్ (యాఎ), సిటిజన్స్ స్పెషాలిటీ హాస్పిటల్ హైదరాబాద్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ క్యాంపు స్థానిక ట్రినిటీ గర్ల్స్ జూనియర్ కాలేజీలో నిర్వహించారు. క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరంలో 500 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ఈ క్యాంపులో సర్జికల్ ఆంకాలజిస్టులు డాక్టర్ జగదీశ్వర్ గౌడ్, డాక్టర్ గంగాభవాని, గైనకాలజిస్టుల బృందం పరీక్షలు నిర్వహించింది. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ?. కరీంనగర్‌లో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపునకు విశేష స్పందన వచ్చిందన్నారు. అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్ అందిస్తున్న నిరంతర సేవలను అభినందించారు. అలాగే సిటిజన్స్ స్పెషాలిటీ హాస్పిటల్ క్యాన్సర్ నివారణ చర్యల గురించి అవగాహన పెంచేందుకు కృషి చేస్తోందని వివరించారు. క్యాన్సర్ వ్యాధిపై అన్ని వర్గాల్లో అవగాహన పెంచేందుకు తరుచూ ఇలాంటి శిబిరాలను నిర్వహించాలని కోరారు. వ్యాధుల సోకడానికి గల కారణాలను పూర్తి స్థాయిలో ప్రజలకు వివరించినప్పుడు అవి సోకకుండా జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఉంటుందని, వ్యాధి ప్రబలిన తరువాత ఆందోళన చెందడం కంటే ముందు జాగ్రత్తలు తీసుకుని దాని బారిన పడకుండా ఉండేందుకే చొరవ చూపాల్సిన అవసరముందన్నారు. ఏవోఐ ప్రాంతీయ సీఓఓ డాక్టర్ ప్రభాకర్ పాలచర్ల మాట్లాడుతూ? శిబిరంలో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడంతో పాటు మొదట్లోనే వ్యాధి లక్షణాలను గుర్తించడంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుక ప్రయత్నించామన్నారు. తొలి దశలోనే క్యాన్సర్ ను గుర్తించి నివారణ చర్యలు తీసుకోవడమే అత్యంత కీలకమన్న విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్ రెగ్యులర్ స్క్రీనింగ్‌ను చేయడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని రోగులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన వైద్యం అందించేందుకు క్లినికల్ నైపుణ్యంపై ఆధునిక సాంకేతికతతో సేవలందించేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. యాఎ అనేది క్యాన్సర్ వ్యాధి గ్రస్తు?లకు సేవలందించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హాస్పిటల్ అని వివరించారు. ఉచిత అల్ట్రాసౌండ్, పాప్ స్మెర్ పరీక్షలు, ఇతర ల్యాబ్ పరీక్షలను కేవలం లక్షణాలున్న రోగులకు మాత్రమే చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఖీఎ కర్ణన్, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, మేయర్ యాదగిరి సునీల్ రావు, జిల్లా వైద్య అధికారి జువేరియా, కార్పోరేటర్ మేచినేని వనజ-అశోక్ రావులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

నిర్మల్ , సెప్టెంబర్ 24: సాంఘిక సంక్షేమ గురుకులాల్లో సౌకర్యాలు ఎలా ఉన్నాయో తెలుసుకునేందుకు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి బడి బాట పట్టారు. సారంగాపూర్ మండలం జాం గ్రామంలోని ప్రభుత్వ సాంఘీక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ స్కూల్, వసతి గృహాలను మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. రెసిడెన్షియల్ స్కూల్‌లో వంట గది, భోజన శాల, వసతి ఇలా అన్ని విభాగాలను నిశితంగా పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న బఇటీవల ఆహారం కలుషితమై విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్న ఘటనల నేపథ్యంలో వంట గదిలో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. తాజా కూరగాయాలను వండాలని, బియ్యం, గుడ్లు, ఇతర వంట సామాగ్రి ఎక్కువ కాలం నిల్వ ఉంచరాదని ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలతో ఆయన మాట్లాడారు. అల్పాహారం, భోజనం రుచికరంగా ఉంటోందా? అన్ని వసతులు అందుబా



# యూఎన్‌లో పాక్ ప్రధాని ఆరోపణల్ని ఖండించిన భారత్





న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24: ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాల్లో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చేసిన వ్యాఖ్యలను భారత్ ఖండించింది. యూఎన్‌లోని ఇండియన్ మిషన్ కార్యదర్శి మిజిటో వినిటో మాట్లాడుతూ.. కశ్మీర్‌పై పాక్ ప్రధాని షెహబాజ్ తప్పుడు ఆరోపణలు చేసినట్లు తెలిపారు. పాక్ సీమాంతర ఉగ్రవాదానికి పాల్పడుతున్నట్లు మిజిటో ఆరోపించారు. భారత్‌పై తప్పుడు ఆరోపణలు చేసేందుకు యూఎన్‌ను పాక్ ప్రధాని వేదికగా చేసుకోవడం సరైన విధానం కాదన్నారు. స్వదేశంలో ఉన్న సమస్యల నుంచి తప్పుదోవ పట్టించేందుకు ఆయన ఇలా చేశారని వినిటో ఆరోపించారు. దావూద్ ఇబ్రహీం గురించి ప్రస్తావించిన భారత్.. శాంతి కావాలని ఆశిస్తున్న దేశం.. ఎన్నటికీ 1993 బాంబు పేలుళ్ల నిందితులకు ఆశ్రయాన్ని ఇవ్వదని అన్నారు. పాక్‌తో భారత్ స్నేహపూర్వక సంబంధాల్ని కోరుతున్నట్లు వినిటో తెలిపారు. ఉగ్రవాదం, ద్వేషం, హింస వద్దన్నారు. స్వదేశంలో మైనార్టీలను పట్టించుకోని పాకిస్థాన్.. ప్రపంచ స్థాయిలో మైనార్టీల రక్షణ గురించి మాట్లాడడం విడ్డూరమన్నారు.

# డిసెంబర్ 23, 24 తేదీల్లో ఐదో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు..

అమరావతి, సెప్టెంబర్ 24: కాలానుగుణ మార్పులతో రచయిత పాత్ర, కర్తవ్యం, కార్యాచరణ లక్ష్యాలుగా ఐదో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు నిర్వహించనున్నారు. విజయవాడలోని పీబీ సిద్ధార్థ కళాశాలలో ఈ ఏడాది డిసెంబర్ 23,24 తేదీల్లో ప్రపంచ తెలుగు రచయితల మహా సభలు నిర్వహించనున్నట్లు మహా సభల గౌరవాధ్యక్షులు మండలి బుద్ధప్రసాద్, అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జీవీ పూర్ణచంద్ ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. కృష్ణాజిల్లా రచయితల సంఘం సహకారంతో ప్రపంచ తెలుగు రచయితల సంఘం నిర్వహించనున్న ఈ మహా సభల్లో తెలుగు భాష, సంస్కృతి, చరిత్ర, సామాజిక రంగాలకు సంబంధించిన వివిధ అంశాలపై విస్తృత చర్చలు జరగనున్నట్లు తెలిపారు. ఈ మహాసభల్లో ప్రతిభా పాటవాలతో రాణిస్తున్న సాహితీ మూర్తులు పాల్గొనాలని వారు కోరారు. రెండు రోజుల పాటు జరిగే సభలకు రచయితలు, సాహిత్య అభిమానులు అక్టోబర్ 31వ తేదీలోగా 93912 38390 నంబర్‌కు ఆన్‌లైన్ ద్వారా రూ.500 ప్రతినిధి రుసుము చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని వారు కోరారు.

ప్రతినిధులకు భోజన, ఉపాహారాలు కలిపించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతినిధులకు మాత్రమే సదస్సులు, కవి సమ్మేళనాల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు. సమయానుకూలతను బట్టి సభా వేదికపై ప్రతినిధులు తమ రచనలు ఆవిష్కరించుకునే అవకాశం ఉంటుందని వారు పేర్కొన్నారు. 2007, 2011, 2015, 2019లో రచయితల ప్రపంచ మహాసభలు స్ఫూర్తిదాయకంగా జరిగినట్లు వారు పేర్కొన్నారు. భాషా సాంస్కృతిక, సామాజిక విలువలు పతనం అంచున నడుస్తున్న తరుణంలో రచయితలను సమాయత్తం చేసేందుకు ఈ మహా సభలు ఉపకరిస్తాయని వారా ప్రకటనలో తెలిపారు.

# కోటి మంది ఆడబిడ్డలకు బతుకమ్మ చీరలు: మంత్రి ఎర్రబెల్లి

జనగామ, సెప్టెంబర్ 24: రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నామని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు (ఇతీతీజీఎవశ్రీశ్రీతి ఆజీఎజీనిజీతీ తీజీనీ) అన్నారు. బతుకమ్మ చీరల కార్యక్రమంతో నేతన్నల జీవితాల్లో వెలుగులలు నిండాయని, చేతినిండా పని లభించిందని చెప్పారు. జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలోని దేవరుప్పుల, కొడకండ్ల, పాలకుర్తి, పెద్ద వంగర, తొర్రూరు, రాయపర్తి మండల కేంద్రాల్లో మంత్రి ఎర్రబెల్లి లబ్ధిదారులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజల పండుగలను ప్రభుత్వమే చేసే కొత్త సంప్రదాయాన్ని సీఎం కేసీఆర్ ఆరంభించారని చెప్పారు. బతుకమ్మను రాష్ట్ర పండుగగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు.

ప్రతి ఏడాది బతుకమ్మ పండుగ సందర్భంగా ఇంట్లో పెద్దకొడుకుగా సీఎం కేసీఆర్ ఆడపడుచులకు చీరలు పంపిణీ చేస్తున్నారని వెల్లడించారు. ఈ సంవత్సరం 24 డిజైన్లు 10 రకాల ఆకర్షణీయమైన రంగుల్లో మొత్తం 240 రకాల దారపు పోగుల అంచులతో చీరలు రూపొందించామన్నారు. దీనికోసం ప్రభుత్వం రూ.339.73 కోట్ల ఖర్చు చేసిందని తెలిపారు. ఇలాంటి పథకం దేశంలో ఎక్కడా అమలవడం లేదని చెప్పారు. పాలకుర్తి నియోజకవర్గంలో రూ.3.70 కోట్ల విలువైన లక్షా 9 వేల 775 చీరలు పంపిణీ చేస్తున్నామన్నారు.




## మీరు పేర్లు మారిస్తే మిమ్మల్ని ప్రజలు మారుస్తారు : బాలకృష్ణ

అమరావతి, సెప్టెంబర్ 24: ఏపీ ప్రభుత్వం ఇటీవల అసెంబ్లీలో ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరుమార్పుపై ప్రముఖ నటుడు, ఎమ్మెల్యే బాలకృష్ణ తీవ్రంగా స్పందించారు. మహానీయుడు ఎన్టీఆర్ పెట్టిన భిక్షతో వైసీపీపార్టీలో బతుకుతున్న నేతలున్నారని దుయ్యబట్టారు. శునకాల ముందు తలవంచుకు బతికే సిగ్గులేని బతుకులని ఆయన విమర్శించారు. విశ్వాసంలేని వాళ్లను చూసి కుక్కలు వెక్కిరిస్తున్నాయని అన్నారు.

తండ్రి గద్దెనెక్కి ఎయిర్‌పోర్టు పేరు మార్చారు. కొడుకు గద్దెనెక్కి యూనివర్సిటీ పేరు మారుస్తున్నారని ఆరోపించారు. ' పేరు మార్చడానికి, తీసేయడానికి ఎన్టీఆర్ అన్నది పేరు కాదు. తెలుగుజాతికి వెన్నెముక 'అని పేర్కొన్నారు. మిమ్మల్ని మార్చడానికి ప్రజలున్నారని హెచ్చరించారు. పంచభూతాలున్నాయ్ తస్మాత్ జాగ్రత్త అని సూచించారు.

## గుడివాడ చేరుకున్న అమరావతి రైతులు-కట్టుదిట్టమైన భద్రత మధ్య కొనసాగుతోన్న మహాపాదయాత్ర

అమరావతి, సెప్టెంబర్ 24: గుడివాడలోకి ప్రవేశించింది అమరావతి నుంచి అరసవల్లికి రైతులు చేపట్టిన మహాపాదయాత్ర. దాంతో గుడివాడ ప్రజలు రైతులకు సంఘీభావం తెలిపేందుకు తరలివచ్చారు. రైతుల పాదయాత్ర నేపథ్యంలో గుడివాడలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడొచ్చన్న నేపథ్యంలో పట్టణంలో భారీ ఎత్తున పోలీసులను మోహరించారు. పెద్ద ఎత్తున రోప్ పార్టీ పోలీసులను రంగంలోకి దించారు. గుడివాడ చేరుకున్న రైతులను పోలీసులు రోప్ ల నడుమ ముందుకు తీసుకెళుతున్నారు. ప్రస్తుతం కట్టుదిట్టమైన భద్రత మధ్య రైతుల పాదయాత్ర కొనసాగుతోంది. టీడీపీ నేత యరపతినేని శ్రీనివాసరావు బైక్ పై గుడివాడ చేరుకున్నారు.

గుడివాడలో రైతుల పాదయాత్ర నేపథ్యంలో, టీడీపీ మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. చింతమనేని గుడివాడ వెళతారన్న అంచనాల నేపథ్యంలో ఏలూరులోని ఆయన నివాసం వద్ద భారీగా పోలీసులు మోహరించారు. చింతమనేనికి నోటీసులు అందజేశారు. అయితే ఆయన నోటీసులు తిరస్కరించినట్టు సమాచారం.

## రూ. 1.5 లక్షలకు చెదలు.. ఆందోళన వ్యక్తం చేసిన వృద్ధ దంపతులు

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 24: ఓ ఇద్దరు వృద్ధ దంపతులు నిరంతరం కష్టం చేసి పోగు చేసుకున్న డబ్బు చెదల పాలైంది. చేతకాని తనంలో ఆ డబ్బే దిక్కు అనుకొని.. భద్రంగా దాచుకున్నారు. కానీ ఆ నగదును చెదలు తినేశాయి. ఇప్పుడు తమ బతుకు ఎలా అని ఆ దంపతులిద్దరూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వివరాల్లోకి వెళ్తే.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు పట్టణంలోని సంజయ్ నగర్‌కు చెందిన గడ్డం లక్ష్మయ్య తన భార్య లక్ష్మితో కలిసి ఉంటున్నాడు. వీరికి సంతానం కలగలేదు. లక్ష్మయ్య మేస్త్రీ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇక తాను సంపాదించిన డబ్బును పీవీసీ సూట్‌కేసులో భద్ర పరిచాడు. వయసు మీద పడుతుండటంతో.. ఆ నగదుతో బతుకొచ్చని భద్రంగా ఉంచాడు. ఇక ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇల్లు పూర్తిగా దెబ్బతిన్నది. అక్కడక్కడ చెదలు కూడా వచ్చింది.

ఈ క్రమంలో సూట్‌కేసు తీసి చూడగా, అందులో ఉన్న డబ్బును చెదలు తినేశాయి. రూ. 2000, రూ. 500, రూ. 200, రూ. 100 నోట్లు పూర్తిగా చిన్న చిన్న ముక్కలుగా మారాయి. అయితే స్థానికుల సూచన మేరకు ఇల్లెందులోని బ్యాంకుల చుట్టూ తిరిగారు. కానీ ఆ నోట్ల మార్పిడి జరగలేదు. హైదరాబాద్ వెళ్లాలని స్థానిక బ్యాంకుల అధికారులు వారికి సూచించారు. ఇక హైదరాబాద్‌కు వెళ్లే స్థోమత తమకు లేదని ఆ దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు బ్యాంకు ఖాతా లేకపోవడంతోనే, ఇంట్లోనే నగదు దాచామని దంపతులు పేర్కొన్నారు.

## నీట మునిగిన రోడ్డులో స్కూల్ బస్సు నుంచి పొగలు- విద్యార్థులను రక్షించిన స్థానికులు

చండీగఢ్, సెప్టెంబర్ 24: నీట మునిగిన రోడ్డులో నిలిచిన స్కూల్ బస్సు నుంచి పొగలు వచ్చాయి. దీంతో విద్యార్థులు ఆందోళన చెందారు. డ్రైవర్ కేకలు వేయడంతో స్కూల్ బస్సులోని పిల్లలను స్థానికులు రక్షించారు. హర్యానాలోని సిర్సా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఫతేహాబాద్‌లో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో నగరంలోని రోడ్లు జలమయమయ్యాయి. ధర్మశాల రోడ్డు మోకాలు లోతు నీటిలో మునిగింది. అయితే శనివారం మధ్యాహ్నం ఒక స్కూల్ బస్సు విద్యార్థులను ఇళ్లకు తీసుకెళ్తున్నది. నీట మునిగిన ఆ రోడ్డులో ఆ స్కూల్ బస్సు నిలిచిపోయింది. అనంతరం ఉన్నట్టుండి స్కూల్ బస్సు కింద నుంచి పొగలు వచ్చాయి. దీంతో అందులోని విద్యార్థులు భయాందోళన చెందారు.

మరోవైపు పొగలు చూసి స్కూల్ బస్సు డ్రైవర్ అప్రమత్తమయ్యాడు. కేకలు వేసి స్థానికులను అలెర్ట్ చేశాడు. దీంతో ఆ ప్రాంతంలో ఉన్నవారు పరుగున ఆ స్కూల్ బస్సు వద్దకు వచ్చారు. రోడ్డు నీట మునగడంతో అందులోని విద్యార్థులను బస్సు కిటికీల నుంచి బయటకు తీసి రక్షించారు. వారిని ఎత్తుకుని రోడ్డు దాటించారు.

కాగా, నీట మునిగిన ఆ రోడ్డు మీదుగా స్కూల్ బస్సు వెళ్లడంతో నీళ్లు ఇంజిన్‌లోకి వెళ్లాయి. దీంతో వేడిగా ఉన్న ఇంజిన్ నుంచి ఒక్కసారిగా పొగలు వచ్చాయి. ఇది చూసి బస్సులోని విద్యార్థులతోపాటు స్థానికులు కంగారు పడ్డారు. హుటాహుటిన స్కూల్ పిల్లలను బస్సు నుంచి బయటకు తీసి కాపాడారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న భారత్, ఆసీస్ టీమ్‌లు



హైదరాబాద్, సెప్టెంబర్ 24: అస్ట్రేలియా క్రికెట్ జట్ల సభ్యులు శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియా క్రికెట్ టీమ్ జట్లు శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకోవడంతో ఎయిర్ పోర్టు వద్ద ఆటగాళ్లకు భారీ భద్రత ఏర్పాటు చేశారు. ఎయిర్ పోర్టులో డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ తో తనిఖీలుచేశారు. రేపు భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా జట్లు మూడో టీ 20 ఆడనున్నాయి.. ఆటగాళ్లను చూసేందుకు అభిమానులు భారీగా తరలివచ్చారు. ఎయిర్ పోర్టు నుంచి నేరుగా ప్లేయర్స్ హోటల్ కు వెళ్లారు.

## అక్టోబరు 15 నుంచి యూకె , యూరప్ దేశాల్లో శ్రీనివాస కల్యాణాలు



తిరుమల, సెప్టెంబర్ 24: ప్రపంచ వ్యాప్తంగా పెద్ద ఎత్తున హిందూ ధర్మ ప్రచారం చేయడంలో భాగంగా అక్టోబరు 15 నుంచి నవంబరు 13వ తేదీ వరకు యూకె,యూరప్ దేశాల్లో శ్రీనివాస కల్యాణాలు నిర్వహించనున్నట్లు టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు . అన్నయ్య భవన్లో ఆయన ఇందుకు సంబంధించిన పోస్టర్ ను విడుదల చేశారు .

ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులకు తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దగ్గర చేయాలని ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి టీటీడీని ఆదేశించారన్నారు . ఈ మేరకు దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో ఇప్పటికే శ్రీనివాస కల్యాణాలు , వైభవోత్సవాలు నిర్వహించామని తెలిపారు .

ఈ ఏడాది జూన్ జులై లో అక్కడి తెలుగు సంఘాలు , ఏపీ ఎన్నార్, టీఎస్ సహకారంతో అమెరికా లోని 9 నగరాల్లో స్వామి వారి కల్యాణాలు నిర్వహించామన్నారు.

యూకె , యూరప్ తెలుగు సంఘాల సహకారం తో అక్కడి భక్తుల కోరిక మేరకు స్వామివారి కళ్యాణోత్సవాలు నిర్వహించబోతున్నామని చైర్మన్ వెల్లడించారు. అక్టోబరు 15న యూకె లోని బానింగ్ స్టేక్ , 16న మాంచెస్టర్, 22న నార్తన్ ఐర్లాండ్‌లోని బెల్ఫాస్ట్, 23న డబ్లిన్‌లో కల్యాణాలు జరుగుతాయన్నారు .

అక్టోబరు 29న ఈయూ లోని జురిచ్ స్విట్జర్లాండ్, 30వ తేదీ నెదర్లాండ్స్ లోని ఆమ్‌స్టార్‌డమ్, నవంబరు 5న జెర్మనీ లోని ఫ్రాంక్ఫర్ట్ , 6న పారిస్ ఫ్రాన్స్ 12న లండన్ 13న స్కాట్లాండ్ లోని ఎడిన్బంలో స్వామివారి కల్యాణాలు నిర్వహించనున్నామని తెలిపారు .

## ఓటరు నమోదుతో పాటు ఓటరు ఆధార్ కార్డుకు అనుసంధానంపై విద్యార్థులకు అవగాహన




మెదక్, సెప్టెంబర్ 24: నేటినిజం (ప్రతినిధి):జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువత తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవలసినదిగా జిల్లా స్వీప్ నోడల్ అధికారి రాజిరెడ్డి విద్యార్థులకు సూచించారు. ఓటరు నమోదుతో పాటు ఓటరు ఆధార్ కార్డు కు అనుసంధానంపై శనివారం స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు అవగాహన కలిగించారు. సులభతరంగా ఓటరుగా నమోదు చేసుకొనుటకు కేంద్ర ఎన్నికల కమిషన్ ఓటరు హెల్ప్ లైన్ యాప్ తో పాటు లిలిలి.నిలబజూ.తిని వెబ్ సైట్ ద్వారా అవకాశం కల్పించిందని అన్నారు. నేటితరం యువతకు ఇంటర్నెట్ వాడకం బాగా తెలుసునని కాబట్టి 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువత యాప్ ను డౌన్ లోడ్ చేసుకొని ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు ఓటు హక్కు, ఓటరు భాద్యత గురించి కళాశాలలోని తోటి విద్యార్థులకు తెలిపి ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రేరణ కలిగించాలన్నారు. ఎన్నికల కమిషన్ ఈ సంవత్సరం నుండి జనవరి,ఏప్రిల్,జులై , అక్టోబర్ 1 న 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువత ఓటరుగా నమోదుకు ఏడాదిలో నాలుగు పర్యాయాలు అవకాశాలు కల్పించిందని అన్నారు. ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా క్యాంపస్ అంబాసిడర్లు ఓటరు కార్డును ఆధార్ కార్డుకు అనుసంధానం చేసుకునేలా, తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించుటలో సహకరించవలసినదిగా కోరారు. ఉత్తమ ప్రతిభ కనబరచిన క్యాంపస్ అంబాసిడర్లకు జాతీయ ఓటరు దినోత్సవం నాడు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందజేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు రాజేశ్వర్, ఎలక్టోరల్ లిటరసి క్లబ్ నాదం పర్సన్ అశోక్, క్యాంపస్ అంబాసిడర్లు, లెక్చరర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## మహిళ శిశు వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మెదక్ జిల్లా అధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు




మెదక్, సెప్టెంబర్ 24: నేటినిజం (ప్రతినిధి):మహిళ శిశు వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మెదక్ జిల్లా అధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు మెదక్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి బ్రహ్మాజీ గారు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రేఖ గారు, ఆచీా కార్యాలయం సిబ్బంది పద్మలత, కరుణ షీలా , సంతోషి, సరళ కుమారి మరియు పాఠశాల ఉపాద్యాయులు పాల్గొన్నారు

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో పాల్గొన్న పలు ఎన్‌జీవోలు



హైదరాబాద్, సెప్టెంబర్ 24: పర్యావరణ పరిరక్షణ, నైపుణ్య శిక్షణ, ఉద్యోగ-ఉపాధి కల్పన కోసం? స్వచ్ఛంద సంస్థలు ఏకం కావాలని నిర్ణయించాయి. సమాజ సంక్షేమం కోసం వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఎన్‌జీవోలు ఒక తాటిపైకి వచ్చి పనిచేసినప్పుడే ఫలితాలు మెరుగ్గా ఉంటాయని వెల్లడించాయి. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఆధ్వర్యంలో శంషాబాద్‌లోని జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ప్రాంగణంలో నవ భారత నిర్మాణంలో ఎన్‌జీవోల పాత్ర అంశంపై సదస్సు జరిగింది. జీఎంఆర్ ఫౌండేషన్, వాక్ ఫర్ వాటర్, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవెల్యూషన్, వందేమాతరం ఫౌండేషన్, గ్రామ బజార్, సీఎస్ఆర్ ఫౌండేషన్‌తోపాటు పలు పర్యావరణ, ఉపాధి శిక్షణ రంగాలకి చెందిన 60 ఎన్‌జీవో సంస్థలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి.

పర్యావరణం, వ్యవసాయం, జలం, ఆరోగ్య రంగాల్లో ప్రభావవంతమైన మార్పుకోసం స్వచ్ఛంద సంస్థలన్నీ కలసి పనిచేయాలనే లక్ష్యంతో ప్రతి నెలలో చివరి శనివారం తామంతా ఒకచోట సమావేశమై తక్షణ, దీర్ఘకాల కార్యాచరణ ప్రణాళికలు, కార్యక్రమాలను నిర్ణయిస్తున్నట్లు ఆయా ఎన్‌జీవోల ప్రతినిధులు తెలిపారు. దేశంలో లక్షలాది ఎన్‌జీవోలు ఉన్నా? వాటన్నింటి మధ్య సమన్వయం లేక ఎవరికి వారే అన్నట్లుగా పనిచేస్తున్నందున? ఫలితాలు పెద్దగా ఉండడం లేదని పేర్కొన్నారు. ఎన్‌జీవోల వల్ల ఉపయోగం లేదనే దురభిప్రాయాన్ని తొలగించే విధంగా తామంతా ఒకే వేదికపైకి వచ్చి పరస్పర సహకారంతో సమష్టి లక్ష్యాలతో ముందుకు సాగుతున్నట్లు వివరించారు. సమావేశం అనంతరం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ప్రతినిధులు? జీఎంఆర్ ప్రాంగణంలో ఆయా ఎన్‌జీవోల ముఖ్య సభ్యులతో మొక్కలు నాటించారు.

## కానిస్టేబుల్ నవీనపై సీపీ సీవీ ఆనంద్ ప్రశంసల వర్షం




హైదరాబాద్, సెప్టెంబర్ 24: ఈ నెల 25న ఉప్పల్ స్టేడియం వేదికగా జరిగే భారత్ – ఆస్ట్రేలియా మ్యాచ్‌కు సంబంధించిన టికెట్లను సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్స్‌లో శుక్రవారం విక్రయించారు. టికెట్ల కోసం క్రికెట్ అభిమానులు భారీగా తరలిరావడంతో అక్కడ పోలీసులను మోహరించారు. అయితే టికెట్లను కొనుగోలు చేసే క్రమంలో తొక్కిసలాట జరిగింది.

ఈ తొక్కిసలాటలో హౌస్ కీపింగ్ సిబ్బంది రంజిత చిక్కుకొని, తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. అక్కడే విధుల్లో ఉన్న పోలీసు కానిస్టేబుల్ నవీన, రంజితను చూసి అప్రమత్తమయ్యారు. వెంటనే బాధితురాలికి సీపీఆర్(కార్డియో పల్మనరీ రిససిటేషన్) చేసి ప్రాణాలు కాపాడింది నవీన. కానిస్టేబుల్ సీపీఆర్ చేసిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి.రంజిత ప్రాణాలను కాపాడిన కానిస్టేబుల్ నవీనను హైదరాబాద్ పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ అభినందించి, ప్రశంసల వర్షం కురిపించారు. నవీన బేగంపేట్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తోంది. కానిస్టేబుల్‌కు ప్రశంసా పత్రంతో పాటు రూ. 5 వేల రివార్డును సీపీ అందించారు.

## నిర్మాణ రంగానికి సర్కారు సహకారం -ప్రభుత్వ విప్ అరెకపూడి గాంధీ

హైదరాబాద్, సెప్టెంబర్ 24: నేషనల్ రియల్ ఎస్టేట్ డెవపల్‌మెంట్ కౌన్సిల్ (నరెడ్కో తెలంగాణ) ఆధ్వర్యంలో హైటెక్స్‌లో ఏర్పాటైన మూడు రోజుల ప్రాపర్టీ షోను శుక్రవారం ప్రభుత్వ విప్ అరెకపూడి గాంధీ, ఎమ్మెల్సీ భానుప్రసాద్, పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్ ప్రారంభించారు. హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో నరెడ్కో 12వ ప్రాపర్టీ షో శుక్రవారం, శని, ఆదివారం రోజులలో నిర్వహిస్తుండగా, 100కు పైగా బిల్డర్లు, డెవలపర్లు, ఆర్థిక సంస్థలు ఈ ప్రదర్శనలో పాల్గొన్నాయి. తెలంగాణ ప్రభుత్వం డెవలపర్లు, బిల్డర్లకు అన్ని విధాలా సహకారం అందిస్తున్నదని ప్రభుత్వ విప్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. మెగా నిర్మాణాల దరఖాస్తులు, అనుమతుల ప్రక్రియను 15 రోజుల్లో పూర్తి చేసేలా ప్రయత్నాలు చేస్తున్నామని పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్ తెలిపారు. ఇతర నగరాలతో పోల్చితే హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం గణనీయంగా వృద్ధిని సాధిస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో నరెడ్కో అధ్యక్షుడు బి. సునీల్ చంద్రారెడ్డి, నరెడ్కో ఇండియా చైర్మన్ అడ్వైజర్ బోర్డు గౌతం చటర్జీ ,నరెడ్కో ఇండియా అధ్యక్షుడు రాజన్, నరెడ్కో తెలంగాణ సెక్రటరీ జనరల్ విజయ సాయి, నరెడ్కో తెలంగాణ ట్రెజరర్ కపిల్ ప్రసాద్ దామెర, నరెడ్కో తెలంగాణ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ కె. శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



